క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్‌నాయకుడు బొరోజు వెంకటరమణ బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కందుల దశరథరామారావు, పాలసంఘం చైర్మన్ చల్లా వేణుధర్‌రెడ్డి, టీఎంపీఎస్ చైర్మన్ ఈదునూరి సంతోష్, ఎస్ఎంసీ చైర్మన్‌లు తండ లింగమూర్తి, బూర్గుల రాంబాబు, నాయకులు జీడి సుందర్, దేశిడి సందీప్‌రెడ్డి, జీడి మహేష్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న గన్నా చంద్రశేఖర్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ఈనెల 17న చిలుకూరులో నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు చామల అశోక్, నియోజకవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

సూర్యాపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని టేకుమట్లలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుష్పలత మృతికి నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన ఓయూ విద్యార్థి నేత, దిశ సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్ తల్లి, రిటైర్డ్ టీచర్ అక్కులు సతీమణి పుష్పలత సంతాప సభను బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎండీసీ) చైర్మన్ మన్నె క్రిశాంక్, అరుణోదయ రాష్ట్ర కన్వీనర్, గాయకురాలు విమలక్క నివాళులర్పించారు. వారితో పాటు నివాళులర్పించిన వారిలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఆర్టీసీ జోనల్ మేనేజర్ పగిడిమర్రి సాల్మన్‌రాజు, వెంకన్నబాబు, పాస్టర్లు అమృతరావ్, పురుషోత్తం, జాకబ్, జాన్‌వెస్లీ, రత్నాకర్, సైమన్, చార్లెస్, డేవిడ్, కరుణకుమార్ ఉన్నారు.

ఉపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య

సూర్యాపేటటౌన్ : నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై పలువురు మతం ముసుగులో వేధించి దాడి చేయడం హేయమైన చర్యని, దీనిని ఖండిస్తున్నామని జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి నాయకులు అన్నారు. ఉపాధ్యాయుడిపై దాడిని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వెంటనే దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రమల్ల రాములు, సీహెచ్.రాములు, కృష్ణారెడ్డి, ఆర్.లింగయ్య, సోమయ్య, రవికుమార్, వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, లాలయ్య, దశరథరామారావు, సయ్యద్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ గ్రామసభ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దోసపహాడ్‌లో 2021-22సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ నిధులకు సంబంధించిన పనులపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులకు జాబ్ కార్డులు లేనివారు దరఖాస్తులు చేసుకొని కార్డులు తీసుకోవాలన్నారు. ఉన్న వారు పనులకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటితొట్లు

- నిర్వహణ లోపంతో శిథిలావస్థకు..
- రూ.లక్షలు ఖర్చయినా నెరవేరని లక్ష్యం
- వినియోగంలోకి తేవాలని రైతుల వేడుకోలు



సేవాలాల్ తండాలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి

చివ్వెంల(సూర్యాపేట): వేసవి కాలంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు మండలంలో అన్ని గ్రామాల్లో ఆరేళ్ల క్రితం ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన నీటితొట్లు నిర్వహణ లోపంతో నేడు నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో నీటితొట్ల చుట్టూ చెట్లు, పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా తయారయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో శిథిలమయ్యాయి. కనీసం వాటిని పట్టించుకున్న నాథులే లేకుండా పోయారు.

మండల వ్యాప్తంగా ఇలా..

మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం 19 గ్రామ పంచాయతీల్లో మాత్రమే అవసరం మేరకు 2016-17 సంవత్సరంలో ఒకటి నుంచి మూడు చొప్పున ఒక్కో తొట్టికి రూ.24 వేల వ్యయం వెచ్చించి దాదాపు 30కిపైగా నిర్మించారు. నిర్మించిన తొలినాళ్లలో అంటే ఏడాది పాటు వాటికి నీటినందించి పశువుల దాహార్తి తీర్చారు. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు సంబంధిత గ్రామ పంచాయతీల పాలకవర్గాలు, అధికారులు వాటి నిర్వహణే మరిచారు. నీటితొట్లు కళ్లముందే నిరుయోగంగా కనిపిస్తున్నా.. శిథిలమవుతున్నా.. వాటిలో నీళ్లు నింపకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అవి వినియోగంలో ఉన్నాయా.. లేదా అని అధికారులు కూడా పరిశీలించిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీటితొట్ల లక్ష్యం నెరవేరకుండానే పోతోంది. ఫలితంగా పశువులకు తాగునీరు అందని దుస్థితి నెలకొంది. మండలంలోని సేవాలాల్ తండాలో నిర్మించిన నీటి తొట్టిలో కనీసం నీరు పోసిన దుస్థితి లేదు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృథా అవుతుందని పలువురు వాపోతున్నారు. వచ్చే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని పశువుల దాహార్తిని తీర్చేందుకు నిరుపయోగంగా ఉన్న నీటితొట్లను వినియోగంలోకి తేవడంతోపాటు అవసరమున్న చోట్లలో కొత్తవి నిర్మించి మూగజీవాలకు దప్పికపాట్లు లేకుండా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి

పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన నీటితొట్లను అధికారులు వినియోగంలోకి తీసుకురావాలి. వచ్చేది ఎండాకాలం సీజన్ కాబట్టి శిథిలమైన వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలి. పశువులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి. – ధరావత్ నరేష్‌నాయక్, రైతు, వాల్యతండా

పశువుల దాహార్తి తీర్చాలి

మండలంలోని చాలా గ్రామాల్లో గతంలో నిర్మించిన పశువుల నీటితొట్లు ప్రస్తుతం ఉపయోగం లేకుండా ఉన్నాయి. రూ.వేలు ఖర్చు చేసి నిర్మించిన నీటి తొట్లను నిరుపయోగంగా ఉంచడం నిధులను వృథా చేయడమే. వచ్చే వేసవిలో నీటితొట్లలో నీరు నింపి పశువుల దాహార్తిని తీర్చాలి.

– కొండ వెంకన్న, రైతు, వట్టిఖమ్మంపహాడ్

ఆరాధనోత్సవాలను విజయవంతం చేయాలి

భానుపురి : సూర్యాపేట పట్టణంలో గురువారం సుధాబ్యాంక్ 23వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ద్విదశాబ్ది త్యాగరాజ ఆరాధనోత్సవాలను విజయవంతం చేయాలని ఆ బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రతిఏటా త్యాగరాజ ఆరాధనోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం సాయంత్రం 4గంటలకు బ్యాంక్ నుంచి త్యాగరాజ స్వామివారి చిత్రపటంతో త్రివేణి గార్డెన్స్‌కు ఊరేగింపు ఉంటుందన్నారు. అనంతరం 5గంటల నుంచి మారుతీ విద్యాసంస్థల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, 6.30గంటలకు ప్రముఖ సినీ సంగీత గాయని శ్రీనిధి వెంకటేశ్‌తో గాత్రకచేరి నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి 8గంటలకు నిర్వహించే సభా కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, గేయ రచయిత కలగ కృష్ణమోహన్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా లలిత సంగీత దర్శక, గాయకుడు మహాభాష్యం చిత్తరంజన్‌ను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. సమావేశంలో బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, డైరెక్టర్లు బోనగిరి భాస్కర్, ఏపూరి శ్రవణ్‌కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, మేనేజర్ రవీందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ సాంబిరెడ్డి

చివ్వెంల(సూర్యాపేట) : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని డీఎల్‌పీఓ సాంబిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్ర సూర్యతండాలో నర్సరీలను పరిశీలించి మాట్లాడారు. తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నర్సరీల్లో మొక్కల కోసం కవర్లలో మట్టిని నింపి మొక్కల పెంపకానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో 30వేల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ టి.గోపి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, ధరావత్ రవి, పంచాయతీ కార్యదర్శులు రజినిరెడ్డి, అరవింద్ నారాయణ పాల్గొన్నారు.

దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

నూతనకల్ : దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో చవగాని శ్రీనివాస్, సున్నం జలేందర్, మధు, జటంగి సైదులుతో పాటు మరో 10మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా కన్వీనర్ కాప రవికుమార్, మద్ది సంజీవరెడ్డి, కొమ్ము పరమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి : డీఎస్పీ



పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ నాగభూషణం

నాగారం : పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై స్వతరమే స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. పోలీసులు సమష్టిగా పనిచేసి పెండింగ్ కేసులు లేకుండా చూడాలన్నారు. సమాజంలో నేరాలను అరికట్టేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఒత్తిడి లేకుండా పనిచేయాలని, రాష్ట్ర పోలీస్‌శాఖలో అమలవుతున్న సాంకేతికత, పనివిభాగాలు, స్టేషన్ నిర్వాహణ అంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో నాగారం సర్కిల్ సీఐ రాజేష్, నాగారం, అర్వపల్లి, తిరుమలగిరి ఎస్‌ఐలు ముత్తయ్య, అంజిరెడ్డి, శివకుమార్, సిబ్బంది రమేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

పలు సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ



నాగారంలో పీఆర్‌టీయూ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ



తుంగతుర్తిలో డీటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దివ్యాంగులు, నాయకులు

నాగారం : మండల కేంద్రంలోని మంత్రి జగదీశ్‌రెడ్డి నివాసంలో పీఆర్‌టీయూ టీఎస్-2023 సంవత్సర క్యాలెండర్లను బుధవారం ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శోభారాణి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కైరంకొండ రమేష్, ప్రధాన కార్యదర్శి కాసం చక్రధర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం పి.వెంకన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుండేటి లక్ష్మణ్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డబోయిన సైదులు, పగిళ్ల రమేష్, రాపర్తి వీరేష్, ముక్కాల శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీరాములు, మహ్మద్ రఫీ, సుధాకర్, రఘు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి దామెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల వీరన్న, బండారి శ్రీనివాస్, రుద్రం మహేందర్, తూముల హన్మంతరావు, అంగోతు యాదగిరి, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులను, బదిలీలను వెంటనే చేపట్టాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి బి.వెంకటయ్య చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాములు, బి.దేవేందర్, సీనియర్ సభ్యులు ఎస్.వెంకన్న, పి.నర్సింహాచారి, బి.రవీందర్, ఎం.సైదులు, కె.శ్రీలత, రాజ్యలక్ష్మి, అంజలి ఉన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీని బుధవారం ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో దివ్యాంగులచే ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్.ఉమర్, విజయ్‌కుమార్, లక్ష్మణ్, వీరబాబు, శ్రీనివాస్, నవీన్, ప్రసాద్, భాస్కర్, దివ్యాంగులు కొమరయ్య, శ్రీరాములు, శ్యాం ఉన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని బి చందుపట్ల గ్రామ జెడ్పీహెచ్‌ఎస్‌లో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీజీయూఎస్) క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాసునాయక్, చీనానాయక్, మమత, కె.అశోక్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలి



అర్వపల్లి: కుంచమర్తిలో మాట్లాడుతున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్

అర్వపల్లి: ఈనెల 18 నుంచి చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అన్నిగ్రామాల్లో వైద్యసిబ్బంది ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. బుధవారం కుంచమర్తి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దృష్టిలోపం ఉన్నవారి సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు నిర్వహించి అద్దాలు అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎస్‌కె.సయ్యద్, ఏఎన్ఎం నాగరాణి, వార్డు సభ్యులు వీరస్వామి, సుహాసిని, భాగ్యమ్మ, శ్రీను, జానిపాష, ఎఫ్ఏ ఏడుకొండలు, వీఓఏ సుజాత తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18నుంచి నిర్వహించే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రజలందరికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్ల అద్దాలను పంపిణీ చేయాలన్నారు. కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శోభారాణి, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, డిప్యూటీ తహసీల్దార్ కంట్లమయ్య, ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కుడారై ఉత్సవాలు



భానుపురి : వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుడారై ఉత్సవంలో పాల్గొన్న అర్చకులు



తుంగతుర్తిలోని రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భానుపురి (సూర్యాపేట) : జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం కుడారై పాయసం నివేదన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆద్యంతం భక్తులు తన్మయత్వం చెందేలా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఆనంద పరవశంతో నృత్యాలు చేస్తూ కీర్తనలు పాడుతూ కోలాహలంగా గడిపారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ రామానుజులరెడ్డి, మొరిశెట్టి శ్రీనివాస్, పూర గాయత్రి, పటేల్ లావణ్య, ఇరిగి కోటేశ్వరి, చల్లా లక్ష్మీకాంత్, లక్ష్మీప్రసాద్, పలువురు పట్టణ ప్రముఖులు వికాస తరంగిణి, ఆండాళ్ గోష్టి, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని శ్రీచెన్నకేశవస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం కుడారై మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు పాయసాన్ని నివేదించారు. భక్తులకు కుడారై ఉత్సవ వైభవాన్ని వివరించారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కుడారై ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు అర్వపల్లి యోగానంద్, ధర్మకర్త కోటమర్తి మల్లయ్య, భక్తులు కీర్తి వెంకటేశ్వర్లు, పున్న హరిప్రసాద్, సత్తిరెడ్డి, శిగ రవి, జగన్నాథం, గుడిపల్లి సులోచన, విజయ, సదాలక్ష్మి, మల్లీశ్వరి, మాధవి పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం కుడారై ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 27వ రోజున గోదాదేవిని ప్రత్యేకంగా అలంకరించి, 108 గంగాలములలో ప్రసాదాన్ని నివేదన చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో పూజారి కాలూరి రామచార్యులు, ఆలయ చైర్మన్ ముత్యాల వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.



అర్వపల్లి : పూజలు చేస్తున్న భక్తులు



ఆత్మకూర్‌లో పాయసాన్ని నివేదిస్తున్న అర్చకుడు

క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుంది



పెన్‌పహాడ్ : కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సీతారాంరెడ్డి

పెన్‌పహాడ్ : క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెట్లముకుందాపురంలో నవయువ సేనా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, మిర్యాల వెంకటేశ్వర్లు, నవ యువ సేన అధ్యక్షులు అంజనపల్లి సుధాకర్, ప్రభాకర్, కట్టెల వెంకటేశ్వర్లు, మణికుమార్, సింగం నాగలింగం, నాగేంద్రబాబు, మామిడి వెంకటయ్య, పానుగోటి సత్యం, బెల్లంకొండ కృష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఏపూరు సర్పంచ్ సానబోయిన రజితసుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు స్నేహబంధంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవిరె పద్మఅప్పయ్య, వార్డ్ మెంబర్లు, గ్రామపెద్దలు, నిర్వాహకులు పోకబత్తిని నవీన్, సానబోయిన ఉపేందర్, వీరబోయిన మహేష్, సానబోయిన సంతోష్, బోర సంతోష్, కుంభం మహేష్, సైదులు, మురళి, మల్లికార్జున్, లక్ష్మణ్, వెంకటేష్, సాయి, మహేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బడి బయట పిల్లల గుర్తింపునకే సర్వే

అర్వపల్లి: బడి బయట ఉన్న, మధ్యలో చదువు మానేసిన పిల్లలలను గుర్తించేందుకు మండల వ్యాప్తంగా సర్వే నిర్వహిస్తున్నామని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. బుధవారం తిమ్మాపురం కాంప్లెక్స్ పరిధిలో సీఆర్‌పీ రామిడి వెంకట్‌రెడ్డి, జాజిరెడ్డిగూడెం కాంప్లెక్స్ పరిధిలో సీఆర్‌పీ జానయ్యలు ఇంటింటికి తిరిగి సర్వే చేస్తుండగా పరిశీలించారు.

తుంగతుర్తి : బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు ఉపాధ్యాయులు, సీఆర్పీలు బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెంలో ఇంటింటి సర్వేను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సీహెచ్ శ్రీనివాస్, అస్ర పర్వీన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయ్‌కుమార్, సీఆర్పీ మల్లయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో 2023-24 విద్య సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం. రమేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్-16న ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజిపురంలో గల ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి 6నుంచి పదోతరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జి.ప్రమీల బుధవారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఫిబ్రవరి 15లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9133033320, 7981046143ను సంప్రదించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూర్ (ఎస్) : తమతో పాటు చదువుకున్న మిత్రుడి భార్య ఇటీవల మృతిచెందడంతో అతడి కుటుంబానికి పలువురు మిత్రులు బాసటగా నిలిచారు. మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన అద్దంకి ఆశీర్వాదం భార్య రాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో 1987-88 పదోతరగతి మిత్రులు రూ.22వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అద్దంకి దయాకర్, రాములు, సత్యనారాయణరెడ్డి, కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

గురుకులంలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

చివ్వెంల : మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామశివారులోని స్వామినారాయణ గురుకుల పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభకనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ ఆర్థిక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ ఓపెన్‌ఫోరం

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ బుధవారం తెలిపారు.

దుబ్బతండాలో పోలీస్ పికెట్

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని దుబ్బతండాలో పోలీసులు బుధవారం పోలీస్ పికెట్ నిర్వహించారు. మంగళవారం రాత్రి తండాకు చెందిన నాగు హత్యకు గురికావడంతో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా మండల ఎస్‌ఐ యాదవేందర్‌రెడ్డి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

నేడు ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం

తుంగతుర్తి : మండల పరిధిలోని అన్నారం గ్రామ ఉపసర్పంచ్‌పై నేడు అవిశ్వాస తీర్మానం పెట్టానున్నారు. వివరాల ప్రకారం.. గ్రామంలో గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఉపసర్పంచ్ పదువులను కైవసం చేసుకుంది. సర్పంచ్‌గా మిట్టగడ్పుల అశోక్, ఉపసర్పంచ్‌గా ఉప్పుల నిర్మల ఎన్నికయ్యారు. కానీ కాంగ్రెస్ నుంచి గెలుపొందిన 7గురు వార్డు సభ్యులు ఇటీవల బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో రాజకీయ సమీకరణాలు మారి, ఉపసర్పంచ్ పదవికి గండం ఏర్పడింది. కొంత మంది వార్డుసభ్యులు ఇటీవల ఆర్డీఓకు ఈ విషయంపై ఫిర్యాదు చేయగా నేడు ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఎంపీడీఓ బీంసింగ్‌కు సూచించారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

అర్వపల్లి: కారు ఢీకొని బీఆర్ఎస్ నాయకుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన నకిరేకల్-తానంచర్ల 365 హైవేపై బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బందెల అర్వపల్లి బుధవారం తన బైక్‌పై అర్వపల్లికి వస్తున్నాడు. ఈ క్రమంలో తుంగతుర్తి వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టి సమీపంలోని పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న అర్వపల్లి తలకు బలమైన గాయం తగలగా వెంటనే సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రికి అక్కడి నుంచి హైదరాబాద్‌కు చికిత్స కోసం తరలించారు. ఎస్సై అంజిరెడ్డి, ఏఎస్సై కృష్ణమూర్తిలు సంఘటన స్థలాన్ని సందర్శించి కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నూతన కమిటీ ఎన్నిక

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీ పరిధిలోని తోపుడు బండ్ల యూనియన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా నాగరాజు, కార్యదర్శిగా దయామణి, కోశాధికారిగా ఉప్పలయ్య, సహాయ కార్యదర్శిగా ఎల్లమ్మ, వీరమ్మ ఎన్నికయ్యారు.